# నీట శుద్ధి యంత్రాల ప్రారంభం..



కర్నూలు, జనవరి, 13, ప్రభాతవార్త : కర్నూలు నగరానికి మంచి నీరు అందించాలనే లక్ష్యంతో హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ నుండి వచ్చిన నీటిని శుద్ధి చేసే యంత్రాలను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ప్రారంభించారు .శుక్రవారం కర్నూలు నగరంలోని టిడ్కో గృహాల నందు హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ నుండి మంచి నీరు శుద్ధి చేసే యంత్రాలను కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, మేయర్ బివై.రామయ్య, కర్నూలు నగరపాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు నగరానికి శుద్ధి చేసిన మంచి నీరు అందించాలనే ఉద్దేశ్యంతో హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ ద్వారా సేకరిస్తున్న నీటిని టిడ్కో పరిసరాల్లో నూతనంగా నిర్మించిన ప్రెషర్ ఫిల్టర్, 3 ఏంఎల్డి ట్యాంక్, స్టోరేజ్ ట్యాంక్ కు 2 కిలో మీటర్ల మేర 250 ఎంఎం డయా పైప్ లైన్ ఏర్పాటు చేయడంతో పాటు 75 హెచ్పీ మోటార్ ద్వారా నీటిని పంప్ చేసి ప్రెషర్ ఫిల్టర్ నందు ఫిల్టర్ చేసి 3 ఎంఎల్డి ట్యాంకు ద్వారా 250 కెఎల్ స్టోరేజ్ ట్యాంకు నందు నిల్వ చేసి నగర ప్రజల అవసరం మేరకు నీటిని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా టిడ్కో నుండి అబ్బాస్ నగర్ వరకు 350 ఎంఎం డయా పైప్ లైన్ కూడ ఏర్పాటు చేశామని దాని వల్ల నగర ప్రజలకు నీటి కొరత లేకుండా మంచి నీరు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం చిన్నటేకూరు సమీపంలోని బాయ్యన్న చెరువు నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రారంభోత్స వంలో టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, ఈఈ చంద్రశేఖర్, డిఈ రవికుమార్ గుప్త, ఏఈ పోరిశా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కర్నూలు । నంద్యాల
వార్త
14 జనవరి 2023 శనివారం పేజీలు 4




పెద్ద పండుగ సందడి వచ్చేసింది.. సంతోషాలను మూటగట్టుకుని..పాత జ్ఞాపకాలతో కొత్త ఆశయాలను రంగరించి సరికొత్త రంగవల్లులతో మరీ వచ్చేసింది.. తెల్లతెల్ల వారకముందే భోగి మంటల వెలుగులతో ఐదు రోజుల పండుగ సందడి ఆరంభానికి మరోసారి ముస్తాభయింది.. ఎంతటి భోగాన్ని అనుభవించినా చివరికి ఇలా మంటల్లో బూడిద కావాల్సిందేనని భోగీ పండుగ అంతరార్థం..పాత జ్ఞాపకాల నుంచి గుణపాఠాలు నేర్చుకుని కొంగొత్త ఆలోచనలను రచించి జీవితంలో కొత్త ఆశలను చిగురింపజేసుకోవాలని భోగీ పండుగ సందేశాన్నిస్తుంది.. అప్పటి వరకు వివిధ రకాలుగా వినియోగించే సామాగ్రి అలా భోగి మంటల్లో కాలిపోతుంటే..అందులోంచి కొత్తదనాన్ని వెతకాలని సూచిస్తుంది..ఈ సృష్టిలో ఏదీ శాశ్వతం కాదని, చివరికి దాని కథ ఇలా ముగిసిపోవాల్సిందేనన్నది ఇందులోని నిజం.. అప్పటి దాకా ఉన్న ఈతి బాధలు, కష్టాలు, కన్నీళ్లును భోగి మంటల్లో వేసి కాల్చేయాలన్నదే సారాంశం.. పండుగతో కొత్త జీవితానికి నాంది పలకాన్నదే ప్రధాన ఉద్దేశ్యం.. గతంలో పడిన కష్టాలు.. పంటసాగులో ఎదురైన సమస్యలన్నీ ఇలా భోగి మంటల్లో వేసి కాల్చేయటం ద్వారా మనసు తేలికపడుతుంది..భవిష్యత్‌పై కొత్త ఆశ మొలకెత్తతుంది.. దాని పర్యవసానమే మరింత ముందుకు నడిపిస్తుంది.. ఫలితంగా ప్రతి రోజూ కొత్తగా ఆశగా సాగుతుంది.. మళ్లీ కష్టాలు, కన్నీళ్లు, ప్రకృతి వైపరీత్యాలు ఎదురవుతూనే ఉంటాయి.. వాటిని తట్టుకుని నిలబడగలిగే సామర్థ్యం పెరుగుతుంది. దాంతో అన్నదాతలో ఆశల ఊసులు మొలకెత్తుతాయి..

- ఎంత భోగమైన మంటల్లో బూడిద కావాల్సిందే..
- మనిషిలోని చెడు లక్షణాలను కాల్చడమే భోగి అంతరార్థం..

## కొత్తదనానికి ప్రతీక.. భోగి..!

కోసిగి, ప్రభాతవార్త

# భ్రమరాంబదేవి అమ్మవారిని.. దర్శించుకోని కర్ణాటక ముఖ్యమంత్రి



శ్రీశైలంప్రాజెక్టు, జనవరి13, ప్రభాతవార్త కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై శుక్రవారంనాడు శ్రీశైలం మహాపుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. ఈయన రాకకోరకు నంద్యాల జిల్లా అదికార యంత్రంగం, స్థానిక దేవస్థానం యంత్రంగం, పొలిస్ యంత్రంగం ముఖ్యమంత్రి రాకపోకల విషయంలో అత్యంతజాగ్రత్తలు తీసుకోని ముమ్మర ఏర్పాట్లు గావించారు. ఈ పర్యటన విషయంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచిని నంధ్యాల జిల్లా కలేక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్.పి రఘువీర్‌రెడి తో సంయుక్తంగా కలసి ముందుగానే దేవస్థానం కమాండ్ కం ట్రోల్ సమావేశ మందిరంలో జిల్లా, దేవస్థానం అదికారులతో పర్యటనకు సంబందించిన ఏర్పాట్లపై సమీక్షించారు. అదే విధంగా ఆయన పర్యటించే ప్రదేశాలన్ని క్షేత్రాస్థాయిలో దేవస్థానం ఈఓ ఎస్.లవన్న, జిల్లా ఏస్పి రఘువీర్‌రెడ్డితో కలసి పర్యటించారు. అదే విదంగా కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బోమై, మాజి ముఖ్యమంత్రి యద్యూరప్ప ఇరువురు శుక్రవారంనాడు శ్రీశైలం సందర్శనార్ధమై సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండుకు చేరుకున్నారు. అక్కడ ఏపి ఆర్దికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా కలేక్టర్ డా.మనజీర్ జిలానీ సామూన్, జిల్లా ఏస్పి రఘువీర్‌రెడ్డి, స్థానిక ఎమ్మేల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి, కర్ణాటక ఏమ్మేల్యేలు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుండి రోడ్డు మార్గంలో వాహనంలో బయలుదేరిన ముఖ్యమంత్రి సాక్షి గణపతి ఆలయంను సందర్శించి పూజాదికాలు నిర్వహించుకున్నారు. తదుపరి భక్తుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన 400 గదులు వసతి గృహంను ప్రారంబించి తదితరి అయా కార్యక్రమాల్లో పాల్గోన్నారు. తదుపరి ముఖ్యమంత్రి బసవరాజ్ బోమై, మాజి ముఖ్యమంత్రి యద్యూరప్పతో కలసి 3.30గంటలకు ఆలయానికి చేరుకున్న నేపధ్యంలో ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం ఆలయ ఈఓ ఎస్.లవన్న, మండలి ఆధ్యక్షులు రెడ్డివారి

2లో

# రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

**- రాష్ట్ర ప్రజలకు భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**



ఆలూరు, జనవరి 13, ప్రభాతవార్త రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆకాంక్షించారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి జయరాం రాష్ట్ర ప్రజలకు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అమలు చేస్తున్నందున ఈ నూతన సంవత్సరంలో జిల్లాలో భోగి, సంక్రాంతి పండుగలను అందమైన రంగవల్లికలు, పిండివంటలు, ఆటపాటలు, బంధుమిత్రులతో అన్ని కుటుంబాలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. అందరు భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని అభిలాషించారు. భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, మకర సంక్రాంతి కాంతులతో ప్రతి ఇళ్ల సంక్షేమం, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని కనుమ కాంతులతో పల్లెసీమలు పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కళకళలాడాలని మంత్రి జయరాం ఆకాంక్షించారు.

# కట్టుదిట్టమైన భద్రత నడుమ కర్ణాటక ముఖ్యమంత్రి పర్యటన..!



శ్రీశైలంప్రాజెక్టు, జనవరి13, ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను శుక్రవారం నాడు కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బోమై, మాజి ముఖ్యమంత్రి యద్యూరప్పతో కలసి శ్రీశైలం పర్యటనలో పాల్గొన్నారు, వీరు మొదటగా సుండిపెంట హెలిప్యాడ్‌కు మధ్యాహ్నం 12.45 గంటలకు చేరుకున్నారు. అక్కడ క్యాబినేట్ మంత్రులు గోవింద్ కర్జోల్, మురుగేష్ నార్ణాని, ఏపి ఆర్దికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, నంద్యాల జిల్లా కలేక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఎస్.పి రఘువీర్‌రెడ్డి, స్థానిక ఎమ్మేల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి, బాగల్‌కోట్ ఎంఎల్ఏ వీరన్నచారంతిమత్, రాయచూర్ ఎంఎల్ఏ శివరాజ్‌పాటిల్, కర్ణాటక ఎంఎల్ఎలు సిద్దుశివాది, ఎ.ఎస్.పాటిల్ మరియు రాష్ట్రీయ ధర్మజాగృతి మహసమ్మేళన ప్రతినిధులు జగదీష్, గురురాజ్ చారంతీమట్, హర్షగుట్టేదార్, కౌశిక్, బసవయ్య మహాలింగపురమత్, ప్రశాంతి దుగ్గతిమత్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టోల్‌గేట్ సమీపంలో బసవేశ్వర వీరశైవ విధ్యావరదాక్ సంఘ నిత్యఅన్నదాన మందిరాన్ని ముఖ్యమంత్రి బసబరాజ్ బోమై, మాజి ముఖ్యమంత్రి యద్యూరప్పతో కలసి ప్రారంబించారు. అనంతరం కంబి మండప స్థలాన్ని పరిశీలించి నిర్మిచనున్న సంస్కృత పాఠశాల, వేదపాఠశాల, వైద్యశాల భవనాలు పరిశీలించారు. అ తరువాత రాష్ట్రియ ధర్మజాగృతి మహసమ్మేళన కార్యక్రమానికి హాజరైయ్యారు. వీరితోపాటు శ్రీశైల జగద్గురు పీఠాదిపతి డా.చెన్నసిద్ధ రామశివాచార్య మహస్వామి, పలువరు పీఠాదిపతులు, ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు. తదుపరి మధ్యాహ్నం 3.30 గంటలకు కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బోమై, మాజి ముఖ్యమంత్రి యద్యూరప్పలు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే ఆలయ ఈఓ ఎస్.లవన్న, మండలి ఆధ్యక్షులు



రెడ్డివారి చక్రపాణిరెడ్డి, అర్చకస్వాములు, వేదపండింతులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామివార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారు సుండిపెంట హెలిప్యాడ్‌కు చేరుకోని తిరుగు ప్రయాణం అయ్యారు. ముఖ్యమంత్రి రాకపోకల సందర్భంగా పోలీస్‌శాఖ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేసారు. ప్రముఖులు తిరుగు ప్రయాణం అవ్వాడంతో పోలిసులు ఊపిరి పీల్చుకున్నారు.

# సేవాచేసే గుణం అందరిలో అలరించాలి



నంద్యాల, జనవరి 13, ప్రభాతవార్తః పేదప్రజలకు సేవచేయాలనే తపన ప్రతిఒక్కరిలో ఉండాలని మాతండ్రి శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాల ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు చేశారని వాటిని స్ఫూర్తిగా తీసుకొని వార్డుల్లో సేవా కార్యక్రమాలు 4వ వార్డు కౌన్సిలర్ తబ్రేజ్ చేయడం అభినందనీయమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ తబ్రేజ్ సొంత నిధులతో వార్డు ప్రజలకు ఉచితంగా సంక్రాంతి కానుకలను పంపిణి చేశారు. వార్డు ప్రజలకు అండగా ఉంటూ పండుగపూట వారికి సరుకులను ఉచితంగా పంపిణి చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కౌన్సిలర్ తబ్రేజ్ డబ్బున్న సావుకారి కాదని అయినా తనకున్న కొద్దిపాటి డబ్బును సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. తనవార్డులో వైశ్య సామాజిక వర్గ ప్రజలున్నా తనను అదరించారని, తనకు టిక్కెట్ ఇచ్చి కౌన్సిలర్‌గా నిలబెట్టిన శిల్పా కుటుంబానికి రుణపడి ఉంటానని వార్డు ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటూ ప్రతికార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేసి వార్డు అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు. వార్డులో సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లానని పనులను పెండింగ్ లేకుండా చేశారని కౌన్సిలర్ త బ్రేజ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా వార్డు ప్రజలకు సంక్రాంతి కిట్లను పంపిణి చేశారు. కార్యక్రమంలో సముద్రాల కుమార్, నాగపుల్లయ్య, రామయ్య, రామయ్య, కందాల కృష్ణమూర్తి, విజయ, బింగుమళ్ళ శ్యామ్, కటికం శశి తదితరులు పాల్గొన్నారు.

# సైకో పోవాలి..సైకిల్ రావాలి టీషర్టులను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే బీసీ




బనగానపల్లెరూరల్, జనవరి13, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సైకో పోవాలి సైకిల్ రావాలి అనే అంశం పై టీషర్టులను విడుదల చేస్తూ అలాగే వీడియోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. రాష్ట్రంలో ఏ నిర్ణయం తీసుకున్నా ఈ సైకో ముఖ్యమంత్రి సైకో పరిపాలన చేస్తున్నరన్నారు. ఈ సైకో ముఖ్యమంత్రి వల్ల ఈ మూడున్నర సంవత్సరాలలో రాష్ట్రం నుంచి పరిశ్రమలు వెనుకకు పోవడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడి గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జీవో నంబర్ 1ని తెచ్చి ప్రజల హక్కులను మరియు రాజకీయ నాయకుల హక్కులను కాలరాస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న పాణ్యంకు.. గవర్నర్ రాక

నంద్యాల, జనవరి 13, ప్రభాతవార్తః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ పాణ్యం మండలం నెరవాడ గ్రామానికి వస్తున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందిగా చేపట్టాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. శుక్రవారం అధికారులతో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జేసి నిశాంతితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ గవర్నర్ పాణ్యం మండలంలోని నెరవాడ గ్రామంలో స్థానిక గిరిజనుల ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. గిరిజనుల జీవనశైలి, అభివృద్ధి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి సమీక్షించనున్నారు. ఇందుకు సంబంధించి సివిల్ వర్క్, అప్రోచ్‌రోడ్డు, భూమి చదును, షామియాన, లబ్దిదారులకు చెక్కు పంపిణి వివరాలు రెండు రోజుల్లో పూర్తిచేయాలని అధికారులను అదేశించారు. నెరవాడ గ్రామంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ట్రైబల్ పాఠశాలలో బహిరంగసభను నిర్వహించనున్నారు. ఈసభకు సంబంధించి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ద వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ్య, ఆర్డీఓలు శ్రీనివాసులు, ఎం దాసు, సబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య..!



అవుకు, జనవరి13, ప్రభాతవార్త: అవుకు పట్టణం కుమ్మరిదొడ్డి వీధిలోని ఓ రైతు అప్పుల బాధ తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని దప్పిలి వెంకట రామసుబ్బారెడ్డి(40)అనే రైతుకు తనకున్న మూడెకరాలతోపాటు మరో పది ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేయగా సరైన దిగుబడి రాకపోవడంతో సుమారు రూ.15లక్షల అప్పు అయిందని ఈ అప్పుల బాధ తట్టుకోలేక జీవితం పై విరక్తి చెంది గురువారం రాత్రి అవుకు చెరువుకట్ట వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అది గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా రైతు కోలుకోలేక మృతి చెందాడు. రైతుకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య లక్ష్మిదేవి ఫిర్యాదు మేరకు అవుకు ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# భృంగివాహనంపై.. శ్రీస్వామిఅమ్మవార్లు

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి13, ప్రభాతవార్త : శ్రీశైలక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకోని పంచాహ్నిక దీక్షతో ఏడురోజుల పాటు నిర్వహించబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు రెండవ నాడైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. ఉత్సవాల్లో బాగంగానే యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణం కోసం చతుర్వేద పారాయణలు, జపాలు, రుద్రపారాయణ చేయడం జరిగింది .తరువాత మండపారాదనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం కార్యక్రమాలు ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదేవిధంగా సాయంకాలం ప్రదోషకాలపూజలను, హోమాలను, జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడ్డాయి. ఈబ్రహ్మోత్సవాల్లో నిర్వహించబడే వాహనసేవలలో బాగంగా సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామివారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో భృంగివాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత పురవీదుల్లో గ్రామెత్సం జరిపించబడింది. గ్రామొత్సవంలో జానపద కళారూపాలు ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. గ్రామొత్సవ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.లవన్న, ఆలయ ఆదికారులు, అర్చకస్వాములు, వేదపండింతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి పాలనలో ప్రజలకు అన్యాయం

**తుగ్గలి, జనవరి 13, ప్రభాతవార్త** వైసిపి పాలనలో ప్రజలకు అన్యాయం జరుగుతోందని టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నుసరాల గ్రామంలో పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలన అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోగా కల్తీ విత్తనాలతో పత్తి రైతులు అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకొనేలా చేశారన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్న ఆదుకోకపోగా కష్టాల పాలు చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బొందిమడుగుల ప్రతాప్ యాదవ్, దేవదాస్, రామాంజనేయులు, మపే ేష్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## వెయిట్ లిఫ్టింగ్ విజేతలకు అభినందన..



**కర్నూలు క్రైమ్, జనవరి, 13, ప్రభాతవార్త** ః జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి శాప్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో క్రీడాకారులు పాల్గొని విజేతలు నిలిచారు. ఈ సందర్భంగా శుక్రవారం కర్నూలు నగరంలోని అవుట్డోర్ స్టేడియంలో ఉన్న వెయిట్ లిఫ్టింగ్ హాల్ నందు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా క్రీడాశాఖ సీఈవోరమణ న్యాయవాది శ్రీధర్ రెడ్డి జిల్లా మైనార్టీసంక్షేమ శాఖ అధికారి మహబూబ్ బాషా సెట్కూరు మేనేజర్ సత్యనారాయణ రీబోర్న్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ అధినేత సుమంత్ కుమార్, హెడ్ కానిసేబుల్ సుదాకర్ లు హాజరై గెలుపొందిన విజేతలకు మెడల్స్ ను బహుకరించారు. అనంతరం సీఈఓ రమణ న్యాయవాది శ్రీదర్ రెడ్డిలు లు మాట్లాడుతూ ఇన్ని రోజులు పాటు కర్నూలులో జగిరిన రాష్ట్ర పోటీలలో క్రీడాకారులు క్రమశిక్షణతో పాల్గొన్ని విజేతలుగా నిలవడం అభినందనీయం అన్నారు. సాధన చేసి రానున్న రోజుల్లో మరిన్ని పటీల్లో పాల్గొన్ని పతకాలే లక్ష్యంగా రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ శిక్షకుడు యూసుఫ్ బాషా రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ విద్యాశాఖ ఆర్జేడిగా బి.ప్రతాపరెడ్డి నియామకం

**నంద్యాల విద్య, జనవరి 13, ప్రభాతవార్తః** రాయలసీమ స్కూల్ ఎడ్యూకేషన్ రీజియన్ ఆర్జెడిగా బండ్లపల్లె ప్రతాపరెడ్డిని నియమిస్తు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రతే ్యక ఉత్తర్వులు జారీచేశారు. కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, పుట్టపర్తి జిల్లాలకు సంబంధించిన విద్యాశాఖ రీజినల్ డైరెక్టర్‌గా ఉత్తర్వులు ఇచ్చా ్చరు. ఈస్థానంలో ఉన్న ఎం వెంకటకృష్ణారెడ్డిని ఏపీ మోడల్‌స్కూల్ జాయింట్ డైరెక్టరుగా బదిలీ చేశారు. ప్రస్తుతం ప్రతాపరెడ్డి ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టరుగా వ్యవహారిస్తున్నారు. ఈశాఖతోపాటు ఫుల్ అడిషనల్ చార్జీగా (ఎఫ్ఎసి) బాధ్యతలు అప్పగించారు. రాయలసీమలోని జిల్లా ్లల్లో విద్యాశాఖలో అనేక రకాల సమస్యలు ఉన్నాయి. వీటిని ఎంతవరకు పరిష్కారం అవుతాయో చూడాల్సి ఉంది.

## ఎస్టీయు ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**కర్నూలు విద్య, జనవరి 13, ప్రభాతవార్తః** సంక్రాంతి పండుగను పురష్కరించుకొని స్థానిక సలాంఖాన్ ఎస్టీయు భవనం నందు సంక్రాంతి ముగ్గుల పోటీలను ఎస్టీయు కర్నూలు జిల్లాశాఖ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న, జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, ప్రధాన కార్యదర్శి టి కె జనార్థన్‌లు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి ఎం వసంతలక్ష్మి, రెండవ బహుమతి ప్రసన్నరాణి, మూడవ బహుమతి దివ్యలు గెలుపొందారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతిసంవత ్సరం కళలు, సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడం కోసం ఈపోటీలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి రాంమోహన్‌రెడ్డి, సుంకన్న, పిసిహెచ్ పాలయ్య, శేఖర్, శ్రీదర్, నరసింహ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడిపై వ్యవసాయ పనిముట్లు



**బండిఆత్మకూరు, జనవరి 13, ప్రభాతవార్తః** సబ్సిడిపై వ్యవసాయ పనిముట్లు రైతులకు అందజేయాలని వ్యవసాయ సలహామండలి సభ్యులు కోరారు. శుక్రవారం మండలంలోని మండల వ్యవసాయ కారా ్యలయం నందు మండల అధికారి సా ్వతీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా మాట్లాడుతూ పిఎం కిసాన్ నగదు రైతుల ఖాతాల్లో జమకావాలంటే ఈనెల 15 తేదిలోపు ఆర్‌బికెల నందు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. రబీలో ఈపంట నమోదు ప్రతిఒక్కరు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. పశువైద్యాధికారి అనుషా మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకం, కోళ్ళ అభివృద్ధి, ఇన్స్ రెన్స్ మొదలగు వాటి గురించి వివరించారు. రూ.2250 నుంచి రూ.3000లు ప్రిమియం చెల్లించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ ్యవసాయ సలహా మండలి చైర్మన్ కృష్ణమల్లారెడ్డి, కమిటీ మెంబర్లు, ఎఇఓ సునందన, విఎఎలు అయేషా, ఆశోక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసగిస్తున్న వైకాపాను సాగనంపాలి-తెదేపా

**వెల్దుర్తి, జనవరి13, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపాలని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 14,15 వార్డుల్లో ఆయన శుక్రవారం తెదేపా నాయకులు, కార్యకర్తలు, బూత్‌కమిటీ సభ్యులతో కలిసి ఇంటింటికి తిరిగారు. మన బతుకులు మారాలన్నా, రాష్ట్రం అభివృద్ధి జరగాలన్నా మనమంతా కలిసి చంద్రబాబునాయుడును మరల ముఖ్యమంత్రిని చేసుకోవాలని బలరాంగౌడ్ ప్రజలకు వివరించారు. రాబోవు ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి, వీరభద్రుడు, నారాయణగౌడ్, యం.బజారు, రఘుల్‌రెడ్డి, దేవదానం, మోష, రాఘవేంద్రగౌడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబదేవి అమ్మవారిని..
## దర్శించుకోని కర్ణాటక ముఖ్యమంత్రి

**తరువాయి...** చక్రపాణిరెడ్డి, అర్చకస్వాములు, వేదపండింతులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. తదుపరి ముఖ్యమంత్రి అలయ ప్రదాన ద్వజస్తంబాన్నికి నమస్కరించుకోని తరువాత రత్నగర్భగణపతి స్వామిని దర్శించుకున్నారు. తరువాత శ్రీ మల్లికార్జునస్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి కర్ణాటక భక్తుల ఇంటి ఇలవేలుపుగా ఆడపడుచుగా బావించే భ్రమరాంబాదేవి అమ్మవారిని దర్శించుకోకుండానే ముఖ్యమంత్రి వెనుదిరగడంపై భక్తుల్లో చర్చానీయాంశంగా మారింది. ఈక్రమంలోనే ఆలయ ఆదికారులు స్వామివారి ఆలయ సమీపంలోనే వేదాశీర్వచనములు వల్లించి, శేషవస్త్రములతో సత్కరించి ప్రసాదాలను అందజేసారు. శ్రీశైలం మల్లికార్జున స్వామివార్లను మాత్రమే దర్శించుకుని తిరుగుపయనం అయ్యారు. ఒక ముఖ్యమంత్రి హోదలో భ్రమరాంబాదేవి అమ్మవారిని దర్శించుకోకుండానే వెళ్లడంపై కర్ణాటక ప్రజాప్రతినిధుల్లో, పీఠాదిపతుల్లో, రాష్ట్రియ ధర్మజాగృతి మహసమ్మేళన ప్రతినిధుల్లో చరా ్చనీయాంశంగా మారినట్లు విశ్వసనీయ సమాచారం. శ్రీశైలం సందర్శనార్థమై ప్రముఖులు ఎవ్వరు వచ్చిన శ్రీస్వామిఅమ్మవార్లను ఇరువురిని దర్శించుకుని వెళ్లడం అనవాయితీగా జరుగుతుంది. కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బోమ్మై శ్రీశైల భ్రమరాంబాదేవి అమ్మవారిని దర్శిచుకోకుండానే వెనుదిరిగి వెళ్లటంలో విషయం ఏమై ఉండవచ్చునన్నది వెల్లడికావాల్సి ఉంది.

## చౌక ధరల దుకాణాలకు నాణ్యమైన కందిపప్పు సరఫరా

**నంద్యాల విద్య, జనవరి 13, ప్రభాతవార్తః** జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు నాణ్యత గల కందిపప్పును సరఫరా చేస్తున్నామని జిల్లా పౌరసరఫరాల అధికారి రాజు, ఎన్ఎన్ఎస్ ఆచార్యులు తెలిపారు. లబ్ద్ధిదారులకు పంపిణిచేస్తున్న కందిపప్పు నాణ్యతపై అరోపణలు వస్తున్న నేపథ్యంలో లబ్దిదారుల అపోహాలు తొలగించాలన్న ఉద్దేశ్యంతో ఒక ప్రయోగాన్ని చేపట్టారు. పట్టణంలోని 73వ చౌకధరల దుకాణానికి నాణ్యత, నిపుణుల బృందాన్ని పంపి లబ్దిదారుల సమక్షంలోనే కందిపప్పునాణ్యతను పరిశీలించారు. పలువురు లబ్దిదారుల ముందే కందిపప్పు ఉడికించి నాణ్యతలో చూశారు. ఉడికించిన కందిపప్పును పరిశీలించగా దుకాణాల్లో కొనుగోలు చేసుకునే పప్పుమాదిరిగానే ఉడుకుతుందని నాణ్యతలో ఎటువంటి తేడాలేదని నిర్ధారించినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం చౌక ధరల దుకాణాల ద్వారా నాణ్యమైన కందిపప్పుతో పాటు మిగతా వస్తువులు సరఫరా చేస్తుందని ప్రజలు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.

## ఉరుసు సందర్భంగా ప్రత్యేక ఫాతేహాలు, అన్నదాన వితరణ

-మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పాతబస్టాండ్ దగ్గర హజరత్ సయ్యద్ మీర్ హాశం అలీ ఖాద్రీ సాహెబ్ గంధం, ఉరుసు సందర్భంగా పట్టణంలోని బీసీ గుర్రెడ్డి కాలనీ గల హజరత్ సయ్యద్ జమాలుద్దీన్ ఖాద్రీ సాహెబ్ దర్గా మరియు జుమ్మ మసీదు ఆవరణంలో గల హజరత్ సయ్యద్ సిద్దిఖ్ ఖలాల్ ఖాద్రీ సాహెబ్, హజరత్ సయ్యద్ ఉసేని బాషా ఖాద్రీ సుత్తారి యమని సాహెబ్‌తో కలిసి దర్గాలలో శుక్రవారం ప్రత్యేక ఫాతేహాలు సమర్పించి అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి. ముందుగా ఆయా దర్గాలకు చేరుకోగానే కమిటీ నిర్వాహకులు, సభ్యులు బీసీ జనార్దన్‌రెడ్డి, బీసీ రాజారెడ్డిలకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కళాకారుల సదస్సును విజయవంతం చేయాలి

**పత్తికొండ, జనవరి13, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని నాలుగు స్తంభాల మండపం వద్ద ప్రజా కళాకారుల సదస్సు చేసేందుకు కళాకారులందరూ హాజరుకావాలని ప్రజా నాట్యమండలి కళాకారులు కాశీవిశ్వనాథ్, రమేష్‌లు తెలిపారు. నాటకాలు, ప్రదర్శనలు ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాల పై సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు సంక్రాంతి సందర్భంగా ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కళారూపంలో ప్రజలకు అవగాహన తీసుకువచ్చే విధంగా ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో కళాకారులు, కవులు ఈ కార్య క్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి



**బేతంచెర్ల, జనవరి13, ప్రభాతవార్త:** నగర పంచాయతీ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ నందు అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేబారాణి, సీఐటీయు నాయకులు వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు, బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఒకరి మధ్య ఒకరికి మానవ సంబంధాలను పెంపొందేందుకు ఉపయోగపడతాయన్నారు. ఇందులో భాగంగానే మారుమూల కాలనీల్లో నివసించే మహిళలు, బాలికలకు క్రీడల పట్ల ఆసక్తిని నింపేందుకు ప్రతి సంక్రాంతికి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని వారన్నారు. మహిళలకు మ్యూజికల్ ఛైర్స్, బాలికలకు పరుగు పందెం, లెమెన్ స్పూన్ గేమ్‌లను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి సీఐటీయు నాయకులు నగేష్, హేమంత్‌లతోపాటు షేబారాణి, వేణుగోపాల్‌లు బహుమతులు అందజేశారు.

## మరాఠ సేవ సంఘ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పాములపాడు, జనవరి13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాములపాడులో శుక్రవారం కర్నూలు మరాఠసేవసంఘ్ క్యాలెండర్‌ను వేంపెంట సింగిల్‌విండో మాజి చైర్మన్ హరిసర్వోత్తమరావ్, మరాఠ సేవ్ సంఘ్ నాయకులు బాలాజిరావ్, గంగాధర రావ్, చలపతిరావ్, నాగభూష ణరావ్, వెంకటేశ్వరావ్, శ్రీనివాసరాౌ, వాసు ఆవిష్కరించారు. మరాఠ సేవ సంఘ్ నాయకులు మాట్లాడుతూ మరాఠ కులస్థులు అన్నిరంగాల్లో రాణించి అభివృద్ధి చెందేందుకు మరాఠ సేవ సంఘ్ కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## జడ్‌పి చైర్మన్‌ను కలిసిన జడ్‌పిటిసి రామకృష్ణ



**దేవనకొండ, జనవరి 13, ప్రభాతవార్త :** మండల జడ్‌పిటిసి రామకృష్ణ(కిట్టు) శుక్రవారం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు ఇవ్వాలని జడ్‌పి చైర్మన్ కోరినట్లు తెలిపారు. ఇందుకు జడ్‌పి చైర్మన్ పాపిరెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే జడ్‌పి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. జడ్‌పి చైర్మన్‌ను కలిసిన వారిలో వైసిపి నాయకులు పి కోటకొండ మీనిగా కృష్ణ ఉన్నారు.

## ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయండి

– ఆర్డీఓ మోహన్‌దాస్



**తుగ్గలి, జనవరి 13, ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్ అన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవి, హౌసింగ్ డిఈ గురుప్రసాద్, ఏఈ విజయ్‌కుమార్‌ల ఆద్వర్యంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు భూ రీసర్వేలపై ఆర్‌డిఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఉగాదిలోగా మండల వ్యాప్తంగా జగనన్న లేఔట్‌లలో జరుగుతున్న ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి తాలుక స్థాయి కబడ్డీ పోటీలు

**మద్దికెర, జనవరి 13, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని పెరవలి గ్రామంలో తాలుక స్థాయి కబడ్డీ టోర్నమెంట్ అండర్-19(65) నిర్వహించనున్నారు. శ్రీ రంగనాథ స్వామి దేవాలయం ముందు పోటీలు జరుగుతాయి. 14,15తేదీల్లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరుగుతాయని మొదటి బహుమతి గ్రామపెద్దలు రూ.10వేలు, రెండో బహుమతి అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం డైరెక్టర్ కొండికారి రంగనాథ్ రూ.7వేలు, మూడో బహుమతి బిజెపి పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఈడిగ రంగాగౌడ్‌లు అందచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు పారా విశ్వనాథ్ మరియు పారా ప్రసాద్‌లు అన్నదాన వసతి ఏర్పాటు చేయనున్నారు. షీల్డ్, మెడల్స్ దాత కొలిమి హుస్సేన్ ఇవ్వనున్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**పత్తికొండ, జనవరి 13, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాలు ఒకరోజు ముందే మొదలయ్యాయి. పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఆకుల సత్య ఇంటి ముందు సంక్రాంతి పండుగ పురస్కరించుకుని రంగవల్లి వేయడం జరిగింది. సత్య ఇంటి ముందు వేసిన సేవ్ వాటర్..సేవ్ లైఫ్..అనే ముగ్గు చూపరులను ఆకట్టుకుంది.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండ తగిన జాగ్రత్తలు పాటించాలి

– ఎస్ఐ విజయ్‌కుమార్



**హాలహర్వి, జనవరి 13, ప్రభాతవార్త :** వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండ తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం క్షత్రగుడి చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు మీ వెంట మీ కుటుంబం ఉంటుందన్న విషయాన్ని మరువకూడదన్నారు. అలాగే యువత ద్విచక్ర వాహనాలను అతివేగంగా నడపరాదని సూచించారు. రోడ్డు నిబంధనలు పాటించి జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఇంద్రుడు, హెడ్ కానిస్టేబుల్ గిడ్డయ్య, కానిస్టేబుల్ గోవర్థన్, చెక్‌పోస్టు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంటల నమోదు ప్రతిరైతు చేయించుకోవాలి



**ఆస్పరి, జనవరి 13, ప్రభాతవార్త :** రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు ఈక్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక ఆర్‌బికె కేంద్రంలో వ్యవసాయాధికారి మునెమ్మ ఆద్వర్యంలో వ్యవసాయ సలహా మండలి కమిటీ సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్ పొందేందుకు ఈ నెల 15వ తేదీలోపు ఈకెవైసి చేయించుకోవాలన్నారు. రబీ సీజన్‌లో సాగుచేసిన పంటలకు ఫిబ్రవరి 15తేదీలోపు ప్రతిరైతు ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. అలాగే రైతులందరు ప్రభుత్వ అనుమతి పొందిన డీలర్ వద్దనే విత్తనాలు, ఎరువులు వాడాలన్నారు. అలాగే రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ముత్తుకూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా అధికారులు వీరేష్, మునిరంగడు, రైతులు తదితరులున్నారు.

## ఈక్రాప్ బుకింగ్ త్వరగా పూర్తి చేయండి

– ఏఓ ఆనంద్



**చిప్పగిరి, జనవరి 13, ప్రభాతవార్త :** మండలంలో రబీ పంటలు వేసుకున్న ప్రతిఒక్క రైతు వివరాలను ఈక్రాప్ బుకింగ్ ద్వారా త్వరగా పూర్తి చేయాలని రైతుభరోసా కేంద్రాల అసిస్టెంట్స్‌కు ఏఓ ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరి వ్యవసాయ కార్యాలయంలో ఏఓ ఆనంద్ ఆద్వర్యంలో మండల వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ ఆనంద్ మాట్లాడుతూ ఇప్పటివరకు రబీ పంటలకు 12,178ఎకరాలు ఈక్రాప్ బుకింగ్ జరిగిందన్నారు. పిఎం కిసాన్‌కు ఈకెవైసి చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే మీసేవా కేంద్రాల్లో చేసుకోవాలన్నారు. మండలంలో ఇప్పటివరకు 70కంప్లీట్ అయ్యిందన్నారు. 30శాతం రైతులు ఈకెవైసి చేసుకోని వారున్నారన్నారు. వారు కూడా పూర్తి చేసుకుంటే ప్రభుత్వం అందించే నష్ట పరిహారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమాదేవి, అగ్రికల్చర్ అసిస్టెంట్స్ రంగస్వామి, సుబ్బరాయుడు, వంశీ, రాకేష్, ప్రతాప్, జ్యోతిర్మయి, సునీత, మనోహర్, భాష తదితరులున్నారు.

## వలసలు వద్దు..ఉపాధి ముద్దు..!

– సర్పంచ్ అరుణ్‌కుమార్



**దేవనకొండ, జనవరి 13, ప్రభాతవార్త :** వలసలు వద్దు..ఉపాధి ముద్దు..అని తెర్నేకల్ గ్రామ సర్పంచ్ యం అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం తెర్నేకల్ గ్రామంలో ఉపాధి పనులను సర్పంచ్ అరుణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పేదరికం నిర్మూలన కోసం వేరే రాష్ట్రాలకు, జిల్లాలకు వలసలు వెళ్లకుండా ఉన్నచోటునే పని కలిపించడం జరుగుతుందన్నారు. అంతేకాక ప్రస్తుతం ఉపాధి దినసరి కూలీ రూ.257లు వేతనం వస్తుందన్నారు. కావున గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు 100రోజుల పని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేటీ మధు, వైసిపి నాయకులు నాగన్న, యేసేపులు పాల్గొన్నారు.

## పెరవలిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

**మద్దికెర, జనవరి 13, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో టిడిపి నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని 5వ వార్డు నందు మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు ఇంటింటికి తిరిగి ప్రస్తుత ప్రభుత్వం పెంచిన నిత్యావసర వస్తువుల ధరల గురించి ప్రజలకు వివరించారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ప్రజలు విసిగివేసారిపోతున్నారన్నారు. ఒక చేత్తో డబ్బు ఇచ్చినట్లే ఇచ్చి మరోచేత్తో అంతకు పదింతలు లాగుతున్నారని మండిపడ్డారు. కావున 2024ఎన్నికల్లో వైసిపి పార్టీకి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పులిశేఖర్, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు రాముయాదవ్, నాయకులు చాకలి నాగప్ప తదితరులున్నారు.

## కంభాలపాడు పాఠశాలలో పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

**క్రిష్ణగిరి, జనవరి13, ప్రభాతవార్త :** మండల పరిదిలోని కంభాలపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు పూర్వపు విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 2002,2003 బ్యాచ్‌కు చెందిన ఆనాటి విద్యార్థి,విద్యార్థినీ లు అప్పటి ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులతో కలిసి సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆనాటి పాఠశాలలో జరిగిన విషయాలను నెమరు వేసుకున్నారు.ఆనాడు చదువుకున్న తమ జాపకాలను నెమరు వేసుకున్నారు.తమ పాఠశాలలో ఆనాడు జరిగిన సంఘట నలు ఉపాధ్యాయులతో తమకున్న అనుబంధాన్ని అందరు ఆనందంగా పంచుకున్నారు.నేడు ఈ పొజిషన్‌కు వచ్చాం అంటే నాడు తమకు గురువులు నేర్పిన విద్యాబుద్దుల వలననే అనే వారు సమావేశంలో తెలియజేశారు.ఆరోజుల్లో చదువుకోవాలంటే సమీపంలో ఉన్న పట్టణాల కు వెళ్లి చదువుకోవాల్సి న పరిస్థితి మాజీ జెడ్.పి.టి.సి కె.యి జయన్న ఎంతో కృషి చేశా దన్నారు.నాటి విద్యార్థులందరు కె.యి జయన్నకు,గురువులకు పూలమాలలతో దుశ్శాలతో సన్మానం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు.రోజంతా అత్యంతం ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి,శివశంకర్,చంద్రకళ,ఆనాటి విద్యార్థులు రవిగౌడు,మధుసూ ధన్ రెడ్డి,రవి,రూపారాణి తదితరులు పాల్గొన్నారు.

## పనిసర్దుబాటు వాయిదా వేసి ముందు పదోన్నతులు ఇవ్వండి

**కర్నూలు విద్య, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా చేయతలపెట్టిన ఉపాధ్యాయుల పనిసర్దుబాటు షెడ్యూల్‌ను వేసవి సెలవులకు వాయిదా వేసి ముందు పదోన్నతులు ఇచ్చినటువంటి ఉపాధ్యాయులకు పాఠశాలలు కేటాయించాలని రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి హృదయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు వారు ప్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కర్నూలు జిల్లా పా ్యప్టో చైర్మన్ యస్ గోకారి అధ్యక్షతన జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, రాష్ట్ర పరిశీలకులుగా హెచ్ తిమ్మన్న, జి హృదయరాజులు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా సె క్రెటరీ జనరల్ గట్టు తిమ్మప్ప, ప్యాప్టో సంఘ నాయకులు జయరాజు, జనార్థన్, మరియానందం, రంగన్న, శ్రీనివాస యాదవ్, మోయిన్‌బాషా, కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం పేరుతో 3,4 తరగతుల విలీనం జిఒ నం.117, 128 మొదలుకొని, ఇటీవల వచ్చినటువంటి బదిలీల జిఒ187 మరియు 190లలో అనేక అశాస్త్రీమైన అసంబద్ధమైన విషయాలు ఉన్నందువల్ల దాదాపు 2000 మంది ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లవలసి వచ్చిందన్నారు. కార్యక్రమంలో ప్యాప్టో సంఘ నాయకులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.40 లక్షలతో రామాలయంలో 18 అడుగుల శ్రీవిష్ణుభాగ్యరథం



**నంద్యాల, జనవరి 13, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో సంజీవనగర్‌లో వున్న రామాలయంలో రూ.40 లక్షల వ్యయంతో 8 మూలల గల 18 అడుగులు గల శ్రీవిష్ణుభాగ్యరథం ఏర్పాటుచేస్తున్నట్లు శ్రీభగవత్ సేవా సమాజ్ నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకదార మధుసూధన్‌రావు, దేవరశెట్టి శ్రీనివాస్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ భక్తుల మధ్య రథోత్సవం, తెప్పోత ్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. 70 మంది భక్తాగ్రేసర్ల సహకారంతో తమిళనాడులో గల పుణ్యక్షేత్రాలకు, పీఠాలకు ఎన్నో దేవస్థానాలకు స్థపతి అధ్వర్యంలో మురుగన్ అనే ఊరులో ఆరునెలలు అహోరాత్రులు శ్రమించి శిల్పాశా స్త్రంలో ఉన్న అన్ని ప్రామణికలు పాటించి 8 మూలల గల 18 అడుగుల రథాన్ని ఉంచారు. కింది నుండి దేవాసనం వరకు ఐదుఅంచల వ్యవస్థలో 102 బొమ్మలు చెక్కించారు. శ్రీవారు, శంఖుచక్రాలతో పాటు దశవతారాలు, మరియు 108 చిన్నతిరుపతులు ఉన్న విషయంతో ముఖ్యమైన 23 స్వరూపాలను చెక్కించారు. నాట్యభంగిమలో సకల దేవతల, అష్టలక్ష్మీల స్వరూపాలను మలిచారు. సింహాసం చేశారు. 8 మూలల్లో ప్రతిమూలలో సింహం, యాలి పెట్టారు. రెండు అశ్వాలను అమర్చారు. వాటిపేర్లు శైబ్య వలహాకతో పాటు బ్రహ్మరథ సారథిగా ఉన్నారు. ఈరథాన్ని చూడడానికి పట్టణంలోని ప్రముఖులతో పాటు సకల జనులు వస్తున్నారు.

## ఈరన్నస్వామివారి రాజగోపురం నిర్మాణానికి రూ.50 వేలు విరాళం



**కౌతాళం, జనవరి13, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో రాజగోపురం నిర్మాణం కోసం బెంగళూరుకు చెందిన లేట్ తుంబలం గుత్తి గోవిందశెట్టి, శకుంతల రూ.50 వేలు విరాళాన్ని శుక్రవారం అందజేశారు. దాతలకు దేవసా ్థన ఆలయ అధికారులు స్వామివారి దర్శనం కల్పించి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కృపంచి, బాండు పేపర్‌ను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ స్వామివారి ఆలయ అభివృద్ధికి ముమ్ముందు కూడా అందజేస్తామన్నారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రకాష్‌స్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## 18న భోగేశ్వరంలో తాత్కాలిక అంగళ్ల కొరకు వేలం పాటలు

**గడివేముల, జనవరి13, ప్రభాతవార్త ;** గడివేముల మండలంలోని దుర్గా భోగేశ్వరంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే కలింగర పండ్లు, చెరుకుగడలు అంగళ్లు 17-02-23 నుంచి 22-02-23 వరకు, ఐస్, కూల్‌డ్రింక్ ్స, సప్లయర్ ్స డెకరేషన్ సామాన్లు బాడుగకు ఇచ్చుకునేందుకు అంగళ్లకు ఒక సంవత్సరకాలానికి గానూ బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 18వ తేదీన వేలం పాటలు నిర్వహిస్తామన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు రూ.10 వేలు దారావతుత చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు 9492405817 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

**కర్నూలు, జనవరి13, ప్రభాతవార్త ;** కర్నూలు విశాఖపట్నం జిల్లాలో జనవరి 8వ తేది నుండి 10 వరకు శాప్ రాష్ట్ర స్థాయి జిమ్నిస్టిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారుల పాల్గొని పతకాలు సాధించారు.ఈ సందర్భంగా కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో జిమ్నాస్టిక్ క్రీడాకారులను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సీఈవో రమణ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహబూబ్ బాషా కర్నూలు నంద్యాల జిల్లాల ప్రధాన శిక్షకులు ఎంఎస్‌వి రాజు నటరాజురావును హాజరై అభినందించారు.ఈ సందర్భంగా సీఈఓ రమణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జిల్లా జిమ్నాస్టిక్ క్రీడాకారులు పతకాలు సాధించడం అభినందనీయం అన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన కోచ్ పవన్ కుమార్ ను ప్రత్యేంగా అభినందించారు.విజేతలు వివరాలు అండర్ 8 పోర్ల విభాగంలోవి నిధి శ్రీరిథమిక విభాగంగలో సుప్రిత కంచు మెడల్స్ అండర్ 12 భీమ్ విభాగంలో టి.జీవిక కంచు మెడల్ అండర్ 12 రిథమిక విభాగంలోటి వర్షిత బంగారు పతకం అండర్ 14 రోమన్ రింగ్ విభాగంలో సిహెచ్ ప్రేమ్ కుమార్ కంచు మెడల్ అండర్ 14 టెబుల్ వాల్ట్ విభాగంలో జె.అభిరామ్ కంచు మెడల్ సాధించారు.

## ఆకట్టుకున్న రంగవల్లులు

**గడివేముల, జనవరి13, ప్రభాతవార్త ;** మండలవ్యాప్తంగా సంక్రాంతి పండగ వాతావరణం నెలకొంది. శుక్రవారం ఉదయం పండగలో భాగంలో ప్రతి ఇంటి ముంగిట మహిళలు పండగ స్వరరదాయాలు ఉట్టిపడేలా రకరకాల రంగవల్లులు వేశారు. ముఖ్యంగా సంక్రాంతి పండగ అంటేనే గుర్తుకొచ్చేది రంగవల్లులు (ముగ్గులు) వేశారు. రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో ఇళ్లన్నీ కొత్త శోభ సంతరించుకున్నాయి. ముగ్గు మధ్యలో గొబ్బెమ్మలు పెట్టి అలంకరించడం హిందూ సంప్రదాయం.

## జగనన్న కాలనీ నిర్మాణ వ్యయాన్ని రూ.5 లక్షలకు పెంచాలి

**-టిడ్కో ఇళ్ళను లబ్దిదారులకు స్వాధీనం చేయాలి**

**నంద్యాల హాస్పటల్, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా రాష్ట్రంలో అందరికి ఇళ్ళ నిర్మాణం పేరుతో చేపట్టిన జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.1.80ల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని సిపిఐ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్‌ల అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సిమెంటు, స్టీలు, ఇటుకలు, ఇసుక, కంకర, కీటికీలు, తలుపులు లేబర్ వ్యయం పెరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన అందరికి ఇళ్లు నినాదంతో కాలనీల్లో ఇళ్ళనిర్మాణం పూర్తిచేయడంలో ఘోరంగా విఫలమయ్యారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి అవాస్‌యోజన కింద పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు మంజూరు చేసినప్పటికి నిర్మాణాలు పూర్తికాలేదన్నారు. టిడ్కో ఇళ్ళ నిర్మాణంలో లబ్దిదారులకు మంజూరైన ఇళ్లు కొందరికి రద్దుచేశారని మరికొందరికి ఇవ్వకుండా కాలయాపన చేయడంతో కంపచెట్లతో శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. టిడ్కో ఇళ్ళు లబ్దిదారులు స్వాధీనం చేయాలని జనవరి 17 నుంచి ఫిబ్రవరి 22 వరకు సంతకాల సేకరణ, విజ్ఞప్తులు, జిల్లా సదస్సు, ఫిబ్రవరి 22న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుంకయ్య, మోటా రాముడు, ప్రసాద్, భాస్కర్, నాగరాముడు, ధనుంజయుడు, ఏపీ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం

**దేవనకొండ, జనవరి 13, ప్రభాతవార్త :** వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయాధికారి సిహెచ్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో సలహా మండలి చైర్మన్ ఎస్ హంపిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కెవికె బనవాసి శాస్త్రవేత్త డాక్టర్ సుజాతమ్మ,డిఆర్‌సి ఏడిఎ వెంకటేశ్వర్లు,ఏఒ శశిధర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సమావేశంలో వ్యవసాయాధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ రబీసీజన్‌కు సంబంధించి వేరుశనగ మరియు మిరప,శనగ మరియు ఇతర పంటలు వేసిన రైతులు తప్పకుండా ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. పంటనమోదు చేయించుకున్న ప్రతిరైతు ఆర్‌బికె సిబ్బంది ద్వారా రైతు ఈకెవైసిని తప్పకుండా చేయించుకోవాలన్నారు. వ్యవసాయ పనిముట్లను టార్పలిన్లు,తైవాన్ పంపులు,ఆయిల్ మోటర్లు మరియు ఇతర పనిముట్లు గ్రూపుగా కాకుండా వ్యక్తిగతంగా ఇవ్వాలని తీర్మాణం చేసినట్లు తెలిపారు. కెవికె బనవాసి శాస్త్రవేత్త డాక్టర్ సుజాతమ్మ మాట్లాడుతూ నేటి వ్యవసాయంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత పథకం రావడం జరిగిందని 2023వచ్చే ఖరీఫ్ సీజన్‌లో చిరుధాన్యాలైన కొర్ర,జొన్న, సజ్జ,రాగి,పెసలు వంటి పంటలు సాగు చేయడం చాలా అవసరం కావున రైతులు ఒకే పంటలు వేయకుండ చిరుధాన్య పంటలు వేసి నేటి తరానికి వాటి ఉపయోగాలు తెలియజేశారు. ఈ సమావేశంలో డిఆర్‌సి ఏడిఎ వెంకటేశ్వర్లు,ఏఒ శశిధర్‌రెడ్డి,ఏఈఓ యోగేంద్ర,రంగన్న,జయరాం,విఏఏలు, విహెచ్‌ఏలు,బోర్డు సభ్యులు ఆకుల మల్లికార్జున,రంగన్న,తిమ్మప్ప,రైతులు పాల్గొన్నారు.

## ఖాళీ కుర్చీలతో సామాజిక తనిఖీ ప్రజావేదిక

**మద్దికెర, జనవరి 13, ప్రభాతవార్త :** మద్దికెర మండల కేంద్రంలోని మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ప్రజలు లేకుండా ఖాళీ కుర్చీలతోనే సామాజిక స్థానిక నిర్వహణ జరిగింది. ఈ సామాజిక తనిఖీ కార్యక్రమానికి అడిషనల్ పిడి సలీంభాష,డివిఓ సిద్దలింగమూర్తి, డిఆర్‌డిఏ ఏఓ షరీఫ్ తదితర అధికారులు వచ్చినప్పటికీ మండలంలో ఉన్న అధికారులు, మేటీలు,ఉపాధి కూలీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ నిర్వహించినట్లు కనిపిస్తుంది. ఇంత రహస్యంగా నిర్వహించడానికి కారణాలు ఏమనగా గత 6నెలల నుండి ఉపాధి బిల్లులు సక్రమంగా చెల్లించలేదని ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న ఉద్దేశ్యంతోనే అధికారులు సమాచారాన్ని వెల్లుబుచ్చిలేరని పలువురు ఉపాధి కూలీలు చర్చించుకుంటున్నారు. హాజరైన వారిలో కూడా వచ్చిన అధికారులను ఏమైనా అడుగుదాం అనుకుంటే స్థానికంగా ఉన్న నేతలు అక్కడే ఉండడంతో ఏమి అడగలేక వెనుతిరిగామని సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి,ఇరిగేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు,ఎంపిపి డిఎస్ అనిత యాదవ్, సర్పంచ్ సుహాసిని,విజేయుడు,వైస్ ఎంపిపి మహేష్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు,ఎంపిటిసి చిట్టి,ఈఓఆర్‌డి మద్దిలేటి,ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవో నంబర్ 1ని భోగి మంటల్లో దగ్ధం చేయండి

**పత్తికొండ, జనవరి13, ప్రభాతవార్త:** ప్రతిపక్షాలు,ప్రజల గొంతు నొక్కేందుకు వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్‌ను 1ని భోగి మంటల్లో దగ్ధం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల పై ర్యాలీలు,రోడ్ షోలు,సభలు,సమావేశాలు నిర్వహించకూడదని ప్రజల,ప్రతిపక్ష రాజకీయ పార్టీల హక్కులను కాలరాసేందుకు తీసుకువచ్చిన జీవో నంబర్ 1 కాపీలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అసంబద్ధమైన జీవోను ఉపసంహరించుకోవాలని రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కులను హరించే విధంగా ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓదార్పు యాత్ర,ప్రజా సంకల్పయాత్రలు చేసిన సమయంలో రోడ్ల పై వైసీపీ నాయకులు,కార్యకర్తలు చేసిన హంగామా ఆయన గుర్తు చేసుకోవాలన్నారు. బ్రిటిష్ పరిపాలనలో ప్రజల హక్కులను హరించే విధంగా వ్యహరించిన తీరును జగన్‌మోహన్‌రెడ్డి అవలంభిస్తున్నారని ఆయన అన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం పై పోరాటం చేస్తుందన్నారు.ప్రజల హక్కుల కోసం ఈ జీవో పై హైకోర్టును ఆశ్రయించడంతో ఆ జీవో పై స్టే విధించడం జరిగిందన్నారు.ప్రజలు,ప్రజా సంఘాల నాయకులు జీవో నంబర్ 1ని భోగి మంటల్లో దగ్ధం చేయాలన్నారు.ఈ కార్యక్రమం ఉదయం 5.30గంటలకు జీవో కాపీలను దగ్ధం చేయడానికి అందరు పాల్గొనాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## వైసీపీ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

**కౌతాళం, జనవరి13, ప్రభాతవార్త ;** నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచేసి ప్రజలను నిలువునా సీఎం వైఎస్ జగన్‌మోమన్‌రెడ్డి మోసం చేశాడని, వచ్చే ఎన్నికల్లో ఓటుతో వైసీపీ పార్టీకి బుద్ధి చెప్పాలని టీడీపీ సీనియర్ నాయులు ఉలిగయ్య ప్రజలను కోరారు. ఈమేరకు శుక్రవాఆం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కౌతాళం మండలంలోని రౌడూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అసమర్థత గురించి వివరించారు. అక్కడి ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. నిరుద్యోగ సమస్య, అడ్డగోలుగా నిత్యావసర ధరలు, మద్యపానం, కుంటుపడినఅభివృద్ధి, ఇసుకమాఫియా తాగునీటి సమస్య, అవినీతి నెలకొందన్నారు. మహిళల భద్రత, కరెంట్ సమస్య, రోడ్ల సమస్య, నిధుల దుర్వినియోగం, గిట్టుబాటు ధరలు, నిలకడలేని పాలన కొనసాగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా కలిసి టీడీపీ పార్టీని అదికారంలోకి తీసుకురావాలని, చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత సురేష నాయుడు, రామలింగ, మూకన్న, సునీల్, చంద్ర, బుడిదొడ్డి శివ, కృష్ణ, షేక్, శ్రీరామ్, నాగరాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ బాల్ బాడ్మింటన్‌కు కోసిగి విద్యార్థి ఎంపిక..



**కోసిగి, జనవరి 13, ప్రభాతవార్త :** జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలకు కోసిగిలోని నారాయణ డిగ్రీ కళాశాల విద్యార్థి మద్దయ్య ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఉసేనయ్య, కరస్పాండెంట్ షేక్షావలి, డైరెక్టర్ చౌదయ్యలు తెలిపారు.. ఇటీవల అంతర్ రాష్ట్ర బాల్‌బాడ్మింటన్ పోటీలలో భాగంగా రాయలసీమ యూనివర్సిటి కర్నూలు నందు జరిగిన పోటీలలో ఈ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభను కనపరచడం జరిగిందన్నారు.. దీంతో యూనివర్సిటి తరుపున జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.. ఈ మేరకు ఈ నెల 13వ తేది నుండి 17 వరకు కర్ణాటక రాష్ట్రంలోని మంగుళూరు యూనివర్సిటిలో జరిగే ఆల్ ఇండియా బాల్ బాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు. ఈ విద్యార్థి ప్రతిభను గుర్తించి కోచింగ్ ఇచ్చిన పీఈటి బాలకృష్ణను కళాశాల యజామాన్యం అభినందించింది.. అంతేకాక భవిష్యత్తులో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలను కూడా ప్రోత్సాహిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బాలాజి, అధ్యాపకులు కాడయ్య, ఇస్మాయిల్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాభివృద్ధికి సహకరించండి : మేజరు సర్పంచ్..

**కోసిగి, జనవరి 13, ప్రభాతవార్త :** మేజరు గ్రామమైన కోసిగిని అభివృద్ధికి ప్రతి వార్డు సభ్యులు సహకరించాలని మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ కోరారు.. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అయ్యమ్మ అధ్యక్షతన వార్డు సభ్యుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడైన పారిశుద్ధ్యం లోపిస్తే వెంటనే సంబందింత కార్యాలయానికి తెలిపాలన్నారు.. అంతేకాక పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్తకుండీలలోనే చెత్తను వేసే విధంగా ప్రజలకు సూచించాలన్నారు.. కాలువల్లో చెత్త చెదారం వేయకుండా చూడాలన్నారు.. ముఖ్యంగా అంటురోగాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా క్లోరినేషన్, స్ప్రేను ఉపయోగించుకునేలా చూడాలన్నారు.. దోమలు రాకుండా వీధుల్లో బ్లీచింగ్‌తో పాటు వేస్ట్ ఆయిల్‌ను వేయాలని, ఇందుకు వార్డు సభ్యులు సహకరించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.. గ్రామంలో మంచినీటి సమస్య ఏర్పడినట్లైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.. తాగునీటి పైపు లైన్లు పగిలిపోయి నీరు వృధాగా పోతున్నట్లైతే వాటికి మూతలు బిగింగేలా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకుని కార్యాలయానికి అందించాలని కోరారు.. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మాణిక్యరాజు, పంచాయతీ సిబ్బంది, యువనాయకులు రాజేష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు సబ్సీడిపై వ్యవసాయ పనిముట్లు అందించాలి..

**కోసిగి, జనవరి 13, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న వ్యవసాయ పనిముట్లను సబ్సీడిపై అందించి వారికి అండగా ఉండాలని వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో మండల వ్యవసాయాధికారి రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు సబ్సీడీపై వ్యక్తి గతంగా వ్యవసాయానికి సంబందించిన స్ప్రేయర్లు, ట్రాక్టర్లు, టార్పాలిన్‌లు ఇతర పనిముట్లను వెంటనే అందించి వారికి అధికారులు వారికి అండగా నిలువాలన్నారు.. అలాగే మండలానికి మంజూరైన మూడు డ్రోన్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు..అనంతరం వ్యవసాయాధికారి రాజు మాట్లాడుతూ ప్రతి రైతు పియం కిసాన్ ఈకేవైసిని తప్పని సరిగా చేసుకోవాలని, ఈ పియం కిసాన్ ఈకేవైసి చేసుకున్న రైతులకు మాత్రమే పియం కిసాన్ డబ్బులు పడుతాయన్నారు..అలాగే రబీ సీజన్‌కు సంబందించి పంట నమోదు చేసుకోవాలని, ఎంత త్వరగా పంట నమోదు చేసుకుంటే అంత మంచిదని, దీంతో పంటల బీమా వర్తించడం జరుగుతుందన్నారు.. ఈ సమావేశంలో వ్యవసాయ సలహా మండలి ఉపాధ్యాక్షులు బెట్టన్నగౌడ్, ఎంపీపీ లవకుశ ఈరన్న, గౌరవ సభ్యులు దుద్ది రామలింగప్ప, పరుశురామ్, రమేష్, మూకయ్య, వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థుల హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటం : :- ఎంఈఓ

**ఆలూరు, జనవరి 13, ప్రభాతవార్త :** విద్యార్థుల హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఎంఈఓ కోమలాదేవి అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ సమైక్య 2023క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ కోమలాదేవి,ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాలు నాగరాజులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న విద్యార్థి నాయకులను వారు అభినందించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మునిస్వామి మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, పిజి చదువుతున్న విద్యార్థులకు శాపంగా మారిన జీఓ 77ను రద్దు చేసి స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని,ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీ వసతి గృహాల్లో వార్డెన్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని,ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీ వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అమ్మఒడి పథకం పాఠశాల,కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు కాలప్ప,సీనియర్ ఉపాధ్యాయులు గోవిందప్ప ,రామకృష్ణ,నాగేంద్రయ ్య,రామకృష్ణారెడ్డి, తుంబళబీడు ఈరన్న,వీరభద్రయ్యస్వామి,నేమకల్ నాగరాజు,ఉరుకుందప్ప, పెద్దఈరన్న,యూసుఫ్,మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ ఈరన్న,దేవదానం, మధుసూదన్‌రెడ్డి,ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శులు మోహన్‌నాయక్,దుర్గానాయక్ తదితరులున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు



**ఓర్వకల్, జనవరి13, ప్రభాతవార్త ;** మండలంలోని హుసేనాపురం గ్రామంలోని అంగనన్ఆడీ కేంద్రంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి హుసేనాపురం అంగన్వాడీ టీచర్‌లు, ఆయాలు, సూపర్‌వైజర్‌లు, బి.ఈశ్వరమ్మ, డాక్టర్‌లు, స్టాఫ్ హాజరయ్యారు. సంక్రాంతి పండగ సంప్రదాయం గురించి తెలియజేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో అన్నిశాఖల అధికారులు పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల సేవలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కేంద్రంలో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం పిల్లలకు అందించాలన్నారు. కేంద్రం యొక్క సేవలను ప్రతిఒక్కరికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ట్యాక్స్ తగ్గించాలని సీపీఎం రాస్తారోకో

**బేతంచెర్ల, జనవరి13, ప్రభాతవార్త :** దేశంలో ఇప్పటికే కుదేలైన రవాణా రంగాన్ని రోడ్డు ట్యాక్స్ పెంపుతో మరింత సంక్షోభంలోకి నెట్టకుండా చూడాలని శుక్రవారం సీపీఎం నాయకులు పాతబస్టాండ్ నందు రాస్తారోకో నిర్వహించారు.ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ పిలుపు మేరకు బేతంచెర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వై.బి.వెంకటేశ్వర్లు,యల్లయ్యలు మాట్లాడుతూ కోవిడ్ కాలం నుండి రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు.దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఆ రంగాన్ని ఆదుకోకుండా త్రైమాసిక రోడ్డు ట్యాక్స్‌ను పెంచుతూ భారాన్ని మోపడం సరికాదన్నారు.ఇందు కోసం విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల రవాణా రంగంలో ఉపాధి పొందే 30శాతం కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వారన్నారు.ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకోకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. రామాంజనేయులు,పలువురు కార్మికులు,నాయకులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి

**ఆదోనిటౌన్, జనవరి13, ప్రభాతవార్త ;** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాఇంచాలని ఆదోని టూటౌన్ సీఐ శ్రీనివాసనాయక్, ఎస్ఐ సూచించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి వాహనదారులకు పలు సూచనలు తెలియజేశారు. మోటార్ సైకిళ్లపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలన్నారు. కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టును ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురిగాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు నెమ్మదిగా వెళ్లాలన్నారు. పోలీసులకు సహకరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**బనగానపల్లెరూరల్, జనవరి13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని దేవనగర్ గ్రామంలో జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మనందాచారి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ అధ్యక్షులు కె.లాయర్ చక్రవర్తి సహకారంతో మహిళలకు ముగ్గుల పోటీలు మరియు బహుమతి ప్రధానోత్సవం,మహిళా విద్యా ఆవశ్యకత పై శుక్రవారం సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా జేఎస్ఎస్ బ్రహ్మనందాచారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు.సంస్కృతి,సంప్రదాయాలకు రంగవల్లులు ప్రతీకలన్నారు.మహిళ విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు.అదే విధంగా ఇల్లాలు చదువు ఇంటికి వెలుగన్నారు.మహిళ విద్య ఆవశ్యకత గురించి ఆయా మహిళలకు వివరించడం జరిగింది.అనంతరం దేవనగర్ అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ దేవనగర్ గ్రామంలో ఇటువంటి కార్యక్రమం జరిపినందుకు దాత అయిన మనం ఫౌండేషన్ అధ్యక్షులు లాయర్ చక్రవర్తికి కృతజ్ఞతలు తెలిపారు.ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో కె.లక్ష్మీదేవి,కృష్ణవేణి,మాధవీ,మద్దమ్మ,దేవనగర్ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, పెన్షనర్ల చెల్లింపులో రెండంచల భద్రత వ్యవస్థ -జిల్లా ట్రెజరీ అధికారిణి

**నంద్యాల విద్య, జనవరి 13, ప్రభాతవార్త:** రిజర్వుబ్యాంకు నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి, పెన్షనర్లు సిఎఫ్ఎంఎస్ ఐడిని అధార్, మొబైల్ నంబరుతో అనుసంధానం చేసుకోవాలని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా ట్రెజరీ అధికారి లక్ష్మీదేవి తెలిపారు. ఆ మేరకు సిఎఫ్ఎంఎస్, హెర్బ్ అప్లికేషన్ ద్వారా చేసే లావాదేవిలకు ప్రభుత్వం రెండంచల భద్రతను తప్పనిసరి చేసిందని తెలిపారు. ప్రతి ఉద్యోగి ఈకెవైసి, అధార్, మొబైల్ పరిశీలనకు జనవరి 20 నాటికి పూర్తిచేయాలని ఆమె ఏటిఓలను, ఎస్టీఓలను ఆదేశించారు. జిల్లా పరిధిలోని అన్నిశాఖల ఉద్యోగులు, పెన్షనర్లు అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి, పెన్షనర్ సంబంధిత వ్యక్తులు, తమ సిఎంఎస్ఎస్ ఐడిని అధార్, మొబైల్ నంబరుతో అనుసంధానం చేసుకోవాలి. సిఎఫ్ఎంఎస్, హెర్బ్ అప్లికేషన్‌లలో అనుసంధానం అయిన తరువాత మొబైల్ ఫోన్‌కు వచ్చే ఓటిపి తప్పనిసరిగా నమోదుచేయాలని అప్పుడే లాగిన్‌కు సార్థకత చేకూరుతుందని తెలిపారు.సైబర్ సెక్యూరిటి బలోపేతం కొరకు ఈవిధానాన్ని తెచ్చినట్లు తెలిపారు. డిడిఓలకు, ఎస్టీఓలకు జనవరి 13లోగ ఎంప్లాయిస్‌కు, పెన్షనర్లకు 20లోగ ఈ ప్రక్రియ ప్రభుత్వం పూర్తిచేయాలని జిఓ నం.7ను విడుదల చేసింది.

## నారా లోకేష్ యువగళం పోస్టర్ విడుదల

**కౌతాళం, జనవరి13, ప్రభాతవార్త ;** రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం పోయి రాక్షసపాలన చేస్తున్నాడని టీడీప తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్‌నాయుడు మండిపడ్డారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు మాట్లాడుతూ టీడీప పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తునన యువగళం పాదయాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. టీడీపీ పార్టీకి అందరూ కలిసి పనిచేద్దామని, యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పాలకుర్తి దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం యువతను అన్ని విషయాల్లో మోసం చేసిందన్నారు. అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి యువతను మోసం చేసిన ఏకైక వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్‌క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిప యువతను నడిరోడ్డుపై వదిలేసిన పార్టీ వైఎస్సార్సీపీ అని చెప్పిపరు. రాబోయే రోజుల్లో యువత తగిన గుణపాఠం వైసీపీకి చెప్పాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధప్ప, మాజీ సర్పంచ్ చంద్ర, రామలింగ, కురుబ కృష్ణ, రహమాన్, లింగేష్, వలి, గొట్టయ్య, వీరేష్, శ్రీరామ్, నాగరాజు, ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## డా.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశానికే ఆదర్శం



**- చింతలపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ**

**మిడుతూరు, జనవరి13, ప్రభాతవార్త ;** మండలంలోని ఒక పల్లెటూరైన చింతలపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. అందుకు కారణం గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగాఎదురు చూస్తున్న కల నిజమైంది. ఎన్నో అడ్డంకులు నిబంధనలు బుజ్జగింపులు ఇవన్నీ దాటి ఎట్టకేలకు పిల్లలు, పెద్దలు, మహిళలు ఏకమై ఎంతో ఉత్సాహంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహ దాత మాజీ సర్పంచ్ రెడ్డివారి బాలమ్మ సహకారంతో చేపట్టిన విగ్రహ ఆవిష్కరణ కర్త మాజీ సర్పంచ్ రెడ్డివారి వెంకటేశ్వర్‌రెడ్డిని భాజా భజంత్రీలు, పూలు చల్లుతూ ఊరేగింపు చేశారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మొదటి విగ్రహ ఆవిష్కరణ కర్త రెడ్డివారి వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు గ్రామస్తులు ఊరేగింపుగా విగ్రహ ప్రతిష్ట ప్రాంతానికి తరలివచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో మండల టీడీపీ నాయకులు కాతా రమేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుండం నాగేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన చేపట్టిన రాజ్యాంగం వల్ల ఎందరో ఉన్నత పదవులు పొంది దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఒక గ్రామంలో, కలిసికట్టుగా అందరూ కలిసి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. విగ్రహ ప్రతిష్టకు యువకుల సహకారంఉత్సాహం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌గణి రమణమ్మ, రెడ్డివారి యల్లారెడ్డి, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జైసూర్య, ఎలీషా, రవి, శివరామిరెడ్డి, చంద్రుడు, వినోద్, చంద్ర, సత్యాలు, అల్ ్స, నాగలూటి రవి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇద్దరిస్ తదితరులు పాల్గొన్ననరు.

